# కోనారెడ్డి చెరువుని సర్వనాశనం చేసిందే బిఆర్ఎస్

## కబ్జాలపై చర్యలు తీసుకోకుండా ఆపిందెవరు?

**ఉన్నమాట మాట్లాడ్డానికి వార్డు సభ్యులుగా గెలవాలా..?**

**ఎవరి స్థాయి ఏంటో వర్ధన్నపేట ప్రజలందరికి తెలుసు**

**రైతుల రక్తం తాగిన వారే ప్రేమ ఒలకబోయడం విడ్డూరం**

**భూ దందాలు చేసిన అక్రమార్కుల ఆరోపణలు సిగ్గు చేటు**

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ,**

**యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు కుల్ల యాకాంతం**



**వర్ధన్నపేట,07మార్చి,తరంగాలు** :గత పాలకుల అక్రమాలు,అన్యాయాలు ప్రజలకు చెప్పడానికి పదవులే కావాలనే సిద్ధాంతం బిఆర్ఎస్‌లో ఉందేమోగాని నిత్యం ప్రజల పక్షాన నిలిచే కాంగ్రెస్ పార్టీలో లేదనే విషయాన్ని బిఆర్ఎస్ నాయకులు గుర్తుంచుకోవాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అభివృద్ధి పేర అడ్డగోలు అక్రమాలు చేసిన బీఆర్ఎస్ నేతలు కాంగ్రెస్ పార్టీపై,పార్టీ నేతలపై చిల్లర మాటలు మాట్లాడడం సిగ్గు చేటన్నారు.వర్ధన్నపేట నియోజకవర్గ కేంద్రంలో వర్ధన్నపేటతో పాటు చుట్టు పక్క గ్రామాలకు జీవనాధారమైన కోనారెడ్డి చెరువును అక్షయపాత్రగా మార్చుకుని ప్రతి ఏడు కోట్ల రూపాయల కేటాయింపులు చేసి అభివృద్ధి పేర అడ్డగోలు పనులు చేసి కోట్ల రూపాయలు దండుకున్నారని ఆరోపించారు.మండలంలో ఆకేరు వాగుతో పాటు ఇతర ప్రాంతాల్లో చెక్‌డ్యాంలు నిర్మించినట్లు గొప్పలు చెప్పుకుంటున్న బిఆర్ఎస్ నాయకుడు వర్ధన్నపేట ఆకేరు వాగు వద్ద నిర్మించిన చెక్ డ్యాంను సరైన ప్రణాళికతో నిర్మించకపోవడం వలన ప్రతిసారి చెక్ డ్యాం పక్కన కోతకు గురౌతున్న పరిస్థితి బిఆర్ఎస్ నేతలకు కళ్లకు కనిపించడం లేదా....? అని విమర్శించారు.దాంతో పాటు బ్రిడ్జీలు నిర్మించామని గొప్పలు చెప్పుకుంటున్న నేతలు దమ్ముంటే ల్యాబర్తి గ్రామంలో ప్రారంభించిన బ్రిడ్జి పనులు ఒక్కసారి వెళ్లి చూసి రావాలని అన్నారు.కోనాపురం చెరువు కబ్జా చేసిన వారే మాట్లాడుతున్నారని చెబుతున్న బిఆర్ఎస్ నేతలు అధికారంలో ఉండగా ఆ కబ్జాదారులపై చర్యలెందుకు తీసుకోలేకపోయారో ప్రజలు సమాధానం చెప్పాలని సవాల్ చేశారు.కోనారెడ్డి చెరువును సర్వనాశనం చేసి కట్ట తెగేలా చేసి రైతుల మీద ప్రేమ ఒలకబోసే ముందు కోనారెడ్డి చెరువు తెగి వందల ఎకరాల్లో పంటను కోల్పవడమే కాకుండా ఇసుక మేటలు పెట్టి వ్యవసాయానికి పనికి రాకుండా తయారైన భూములకు సంబంధించిన రైతులను ఏ మాత్రం ఆదుకున్నారో దమ్ముంటే బయటపెట్టాలని సవాల్ విసిరారు.ధరణి పేర వేలాది ఎకరాల భూములను మాయం చేసి ఎస్సీ, ఎస్టీ ప్రజల భూములను అభివృద్ధి పేర లాక్కుని బీదల కడుపు కొట్టిన బిఆర్ఎస్ ప్రభుత్వంలో పాలకుల వద్ద చెంచాలుగా చెలామణి అయ్యే నేతలు అధికారం కోల్పోయే సరికి రైతుల పాట పాడడం హాస్యాస్పదంగా ఉందన్నారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు పోషాల వెంకన్న గౌడ్,వర్ధన్నపేట మండల యువజన కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు కుల్ల యాకాంతం, తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి పీఏసిఎస్ చైర్మన్ రాజేష్ ఖన్నా పరామర్శ

## మృతుడి పార్థివదేహానికి నివాళులు



**వర్ధన్నపేట,07మార్చి,తరంగాలు** :మృతుడి కుటుంబాన్ని వర్దన్నపేట పీఏసిఎస్ చైర్మన్ రాజేష్ ఖన్నా పరామర్శించారు. వర్దన్నపేట మండలంలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన కనూరు కుమారస్వామి శుక్రవారం అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న పీఏసిఎస్ చైర్మన్ రాజేష్ ఖన్నా మృతుడి స్వగృహణికి చేరుకొని పార్థివదేహనికి పూలమాల వేసి నివాళు లు అర్పించారు.అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి సంతాపం తెలిపారు.ఈ కార్యక్రమంలో కదం మహేందర్,దామెరగాని స్వామి, దేవరాజ్,కమ్మగోని రవి,ఆంజనేయులు,గ్రామ పెద్దలు,గ్రామస్తులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో విశ్రాంత ఉపాధ్యాయుడు మృతి

## ఇద్దరు అంధులకు వెలుగులు ప్రసాదించారు..!

**- దుఃఖంలో కూడా నేత్రదానం చేసి స్ఫూర్తిగా నిలిచిన కుటుంబం**

**- అభినందించిన సదాశయ ఫౌండేషన్ స్థానిక కార్పొరేటర్ స్వరూపరాణి ,సుధార్రెడ్డి**



వర్ధన్నపేట,7మార్చి,తరంగాలు:

అనారోగ్యంతో విశ్రాంత ఉపాధ్యాయుడ మృతి చెంది ఇద్దరి అంధులకు వెలుగు ప్రసాదించిన సంఘటన హన్మకొండ జిల్లాలోని 100ఫిట్ రోడ్డులోని అమరావతినగర్ చెందిన బవిరిశెట్టి సోమలింగం.ఎంతో మంది విద్యార్థులకు విద్యాబుద్ధులు చెప్పి వారి ఉన్నతా శిఖరాలకు సహకరించి చివరికి అనారోగ్యంతో మృతి చెంది తన నేత్రాలు ఇద్దరి అందులకు వెలుగు ప్రసాధించాలని సంకల్పంలో వారి కుమారులు బవిరిశెట్టి శశిధర్ ప్రసాద్ .రవి,కొడళ్లు కురుణ,శ్వేత,స్వప్న మామ చనిపోయిన దుఖంలో ఉన్న తన నేత్రాలను ఇద్దరు అంధులకు దానం చేసి వారికి వెలుగులు ప్రసాదించి.. మరణంలో కూడా అందరికీ స్ఫూర్తిని చాటుకున్నారు వారి నేత్రాలను దానం చేస్తే ఇద్దరికి చూపును ప్రసాధించవచ్చుని, మృతుని కుటుంబ సభ్యులకు సదాశయ ఫౌండేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి చౌడవరకు లింగమూర్తి అవగాన కల్పించారు. దింతో స్పందించిన కుటుంబ సభ్యులు నేత్రదానంకు అంగీకరించారు.భార్య అనంతమ్మ ,కుమారులు బవిరిశెట్టి శశిధర్ ప్రసాద్ .రవి,కొడళ్లు కురుణ,శ్వేత,స్వప్న లను సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు టి.శ్రవణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి సీహెచ్. లింగమూర్తి, గౌరవ అధ్యక్షుడు సానా రామకృష్ణా రెడ్డి, ముఖ్య సలహాదారులు నూక రమేష్, జాతీయ కార్యదర్శి మేర్గు భీష్మాచారి, ప్రచార కార్యదర్శి కే.ఎస్.వాసు